# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

- రాష్ట్ర,జిల్లా సరిహద్దుల్లో 15 చెక్ పోస్టుల ఏర్పాటు నిరంతర పర్యవేక్షణ
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా పోలీస్,మైనింగ్,తదితర శాఖల సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని అధికారులకు ఆదేశించారు.చెక్ పోస్టులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆంధ్ర నుంచి ఇసుక రవాణా చేసిన వాహనాలపై కేసులు నమోదు చేయడం,వాహనాలను జప్తు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై స్థానిక పోలీసుల పెట్రోలింగ్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ అధికారుల నిరంతరం నిఘాతో పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలని సూచించారు.జిల్లా,రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 15 చెక్ పోస్టులలో సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 21 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5





# అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

- ఇసుక వనరులు, ఇతర గనుల వివరాల సర్వే రిపోర్టులు తయారు చేసి అందించాలి
- డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలం వారీగా గ్రామీణ ప్రాంతాల పరిసరాలలో అందుబాటులో ఉన్న ఇసుక వనరులు, ఇతర గనుల వివరాలకు సంబంధించిన సర్వే రిపోర్టులు తయారు చేసి పకడ్బందీగా అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ రవాణా అంశంలో నియంత్రణ సాధించాలని, పత్రికలలో రెగ్యులర్ గా అక్రమ ఇసుక, మట్టి రవాణాపై వార్తలు వస్తున్నాయని

మిగతా 2 లో...



# బంగారు భవిష్యత్తు కోసం లక్ష్యంతో చదవాలి

## - ఎమ్మెల్యే రాగమయి

- ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ యూనిఫాం పంపిణీ
- బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సత్తుపల్లి, సెప్టెంబర్20 (ప్రజాజ్యోతి):** బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకునే విధంగా ప్రతి ఒక్కరు ఉండాలని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పట్టణంలోని శ్రీ బండి శోభనాచలం జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శాసన సభ్యురాలు విశిష్ట అతిథిగా హాజరైనారు. విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా నోటు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మ వేడుకలను ఏర్పాటు చేయగా, విద్యార్థులు అధ్యాపకులతో కలిపి బతుకమ్మ వేడుకలను పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో, చదువుకోవాలని

మిగతా 2 లో...

# జాతీయ రహదారుల పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు
- జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించిన సీఎస్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జాతీయ రహదారుల నిర్మాణాలు అయ్యేలా పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి సిఎస్, జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో

మిగతా 2 లో...

# ఆల్ ఇండియా ఎంబిబిఎస్ ర్యాంకుల్లో ప్రతిభ చాటిన కల్లూరు మండల విద్యార్థులు...





**కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి :** ఆల్ ఇండియా ఎంబీబీఎస్ విడుదల చేసిన ర్యాంకుల్లో కల్లూరు మండలానికి చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆల్ ఇండియా ఎంబిబిఎస్ ర్యాంకుల్లో ఘన విజయాన్ని సాధించారు. శుక్రవారం ఆల్ ఇండియా ఎంబిబిఎస్ ర్యాంకుల్లో కల్లూరు మండల పరిధిలోని ఎరబోయినపల్లి గ్రామానికి చెందిన బీరవల్లి లీలా కృష్ణ, ముగ్గు వెంకటాపురం గ్రామానికి చెందిన చింతకాయల రామలక్ష్మి లు ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. కల్లూరు మండలానికి ఆల్ ఇండియా స్థాయిలో వన్నెతెచ్చిన విద్యార్థిని విద్యార్థులకు

మిగతా 2 లో...

## బంగారు భవిష్యత్తు కోసం లక్ష్యంతో చదవాలి... ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

, చెడును పూర్తిగా వదిలి వేసి,బంగారు భవిష్యత్తు కోసం చదివి స్థిరపడాలని, మీకు అండగా ప్రిన్సిపల్,శాసనసభ్యురాలు నేను ఉన్నానని అధైర్య పడవద్దు,ప్రతి ఒక్కరికి సహాయం చేసే బాధ్యత నాదేనని,విద్యార్థులకు అభయమిచ్చారు. ఇప్పుడే గోల్ పెట్టుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందని, లేదంటే జీవితాంతం కూలి పనులు చేసుకుని భార్య, పిల్లలను పోషించే పరిస్థితి వస్తుందని, చెడు వ్యసనాలకు పోయి జీవితాన్నే అంధకారంలోకి తీసుకెళ్లవద్దు అని, తాత్కాలికమైన సంతోషాలను వదిలివేయాలని, ఉద్యోగ సంపాదిస్తే తల్లిదండ్రులకు, సమాజానికి,కళాశాలకు మంచి పేరు వస్తుందని, ప్రస్తుతం ఉన్న రోజులు చాలా చెడ్డ రోజులు, విద్యార్థుల జీవితాలు పాడు అవ్వాలి అంటే క్షణాలలో పాడవుతాయి, ప్రతి ఒక్కరు భవిష్యత్తుపై ఆలోచన పెట్టుకొని జీవితంలో స్థిరపడాలి అని విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

పెద్దగా స్పందన ఉండటం లేదని, దీనిని వెంటనే సవరించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఇసుక, మట్టి రవాణా కోసం జారీ చేసిన అనుమతులను సమీక్షించుకొని నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూడా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుతుందని, మనం జారీ చేసిన అనుమతులు మేరకే ఇసుక రవాణా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు.జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు పెంచాలని అన్నారు. అక్రమాల నియంత్రణకు పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులు రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.మైనింగ్, రెవెన్యూ,పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ.ఏ.శ్రీనివాస్,భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్,టి.జి.ఎం.డి.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్, గ్రౌండ్ వాటర్,ఇరిగేషన్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఎంబిబిఎస్ ర్యాంకుల్లో ప్రతిభ చాటిన కల్లూరు మండల విద్యార్థులు...

(మొదటి పేజీ తరువాయి...)

కల్లూరు మండల వ్యాప్తంగా ప్రజలు అభినందనలు తెలిపారు. ఆలిండియా ర్యాంకుల్లో ఎరబోయినపల్లి గ్రామానికి చెందిన బీరవల్లి నారాయణ కుమారుడు లీలా కృష్ణకు ఆల్ ఇండియా ర్యాంక్ 209374, స్టేట్ ర్యాంకులు 4600, అదేవిధంగా ముగ్గు వెంకటాపురం గ్రామానికి చెందిన చింతకాయల రామలక్ష్మి ఆల్ ఇండియా ర్యాంకులు 140894, స్టేట్ బ్యాంక్1824, ఎంబిబిఎస్ సీట్లను దక్కించుకున్నారు ఆయా గ్రామాలలోని ప్రజలు ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు వెల్లువెత్తాయి నిరుపేద కుటుంబాలలో మట్టిలో మాణిక్యంలో ఎంబిబిఎస్ సీట్లు సాధించడం పట్ల మండల ప్రజలు హర్ష వ్యక్తం చేశారు.

## తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**తిరుమ లాయ పాలెం, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పూల పండగ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది నేషనల్ గ్రీన్ కోర్ ఎన్ జి సి – సైన్స్ టీచర్స్, ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు, ఉపాధ్యాయునిలు పాఠశాలలోని బాలికల తో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శోభన, కృష్ణ కళా, గోపమ్మ, ఉమాదేవి, శ్రీదేవి, విజయలక్ష్మి , హనుమంతు, శేష పని, రఘు బాబు, ప్రసాద్, శ్యాం కుమార్, హమీద్, నరేందర్ పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ముమ్మరంగా యూరియా పంపిణీ చేసిన అధికారులు



**పాలేరు ఆర్సి, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి**: కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో శనివారం నాల్గవ విడత యూరియా బస్తాలను అగ్రికల్చర్, సోసైటీ, పంచాయతీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణి చేశారు. అగ్రికల్చర్ ఏఈవో రవిందర్ ఆధ్వర్యంలో 441 నుంచి టోకెన్ నుంచి 550 టోకెన్ వరకు మొత్తం 110 యూరియా బస్తాలను జీళ్ళచెరువు రెవెన్యూ పరిధిలోని జీళ్ళచెరువు, కేశ్వాపురం, మునిగేపల్లి, అగ్రహారం, గోపాలరావుపేట రైతులకు పంచాయతీ కార్యాలయంలో పంపిణి చేశారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు యూరియాను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏఈవో రవీందర్ మాట్లాడుతూ రైతులందరికీ యూరియాను పంపిణి చేస్తున్నామని, వారం రోజుల వ్యవధిలో నాలుగు సార్లు యూరియా జీళ్ళచెరువుకు వచ్చిందన్నారు. రైతులందరికీ సరిపడా యూరియాను అందజేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, మొక్క ఉపేందర్, ఐతగాని నాగేశ్వరరావు, బెజవాడ శ్రీకాంత్, సునిల్, సిబ్బంది రమేష్, గోపి, నాగయ్య, వెంకన్న, గ్రామ దీపికా మౌనిక పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బతుకమ్మ సంబరాలు



**ముదిగొండ: (ప్రజా జ్యోతి ) సెప్టెంబర్: 20:** మాదాపురం ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ డి. అనూష, పాఠశాల హెచ్ఎం ఎం.వి పద్మ, స్టాఫ్ ఏ.నిర్మల కుమారి, ఆర్.సామేలు, డి. శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎండిఎం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పక్కనే ఉన్న చిన్న కాలువలో బతుకమ్మల్ని నిమజ్జనం చేశారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేశారు. విద్యార్థులలో ఉన్న లోటు పాట్లు సరిదిద్దుకోవటానికి ఈపీటీఎంలు సహాయపడతాయని, టీచర్స్ కి తల్లిదండ్రులకి మంచి సత్సంబంధాలు ఏర్పడతాయని ప్రధానోపాధ్యాయురాలు పద్మ తెలియజేశారు.

## ముదిగొండ ఆరోగ్య కేంద్రంలో మహిళా ఆరోగ్య శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం



**ముదిగొండ: (ప్రజాజ్యోతి) సెప్టెంబర్: 20:** ముదిగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో, భాగంగా శనివారం ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ సునయన, చిన్న పిల్లల వైద్య నిపుణులు పి హెచ్ సి నేలకొండపల్లి వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి పాల్గొని 50 మంది విద్యార్థులకు మరియు స్త్రీలకు పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన రక్త పరీక్షలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ హోమియో వైద్య అధికారి నస్రీన్ జహాన్. ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డి బోయిన రామారావు, ఫార్మసిస్ట్ సత్యవతి, ఆర్ బి ఎస్ కే వైద్యులు చంద్ర ప్రకాష్, అమూల్య, తదితరులు పాల్గొన్నారు.

వర్కర్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు.

## సంఘీభావం తెలిపిన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ బృందం.



**కారేపల్లి, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు వేతనాలు పాత జీవో ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశ్రమ పాఠశాలల ఎదుట వర్కర్లు జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు శనివారం కు 9వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో వర్కర్లు లేక అవస్థలు పడుతున్నామని డైలీ వేజ్ వర్కర్ల వేతనాల చెల్లింపుకు 2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను ప్రస్తుతం అమలు చేయాలని చూడటం విచారకరమన్నారు. జీవో 64తో వేతనాలు చెల్లిస్తే వర్కర్లకు సగం వేతనాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జీఓ నెంబర్ 64ను అమలకు పూనుకోని వేతనాలు తగ్గించే ప్రయత్నం చేయటం విచాకరమన్నారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. అందోళన చేసిన ప్రతి సారి హామీ ఇవ్వటం అమలుకు నోచుకోక పోవటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు,సంఘీభావం తెలిపిన వారిలో డిప్యూటీ వార్డెన్ ఇస్లావత్ హచ్యా నాయక్, సూర్య, భాస్కరరావు, బాదావత్ వీరన్న, తులసి దాస్, శ్రీరామ్, నాగేశ్వరరావు, చంద్రయ్య, సక్రాం, పి మోహన్, మోహన్, కనకదుర్గ, ప్రమీల, ద్రౌపతి, మానస, కళ్యాణి, భవాని, నీరజ, నాగమణి, పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు,హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్ – డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ – మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎస్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సి.ఎస్.కే.రామకృష్ణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పలు జాతీయ రహదారుల నిర్మాణ పనులు భూ సేకరణ ఆలస్యం కావడం వల్ల పురోగతి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారని తెలిపారు.నాగపూర్ విజయవాడ ప్రాంతాలను కలుపుతూ వేసే ఎన్.హెచ్.163జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే మన రాష్ట్రంలో 278 కి.మీ. వేయాల్సి ఉంటుందని, దీనికి అవసరమైన 1382 హెక్టార్ల భూ సేకరణకు ఇప్పటి వరకు 1184 హెక్టార్ల భూ బదలాయింపు పూర్తి చేశామని అన్నారు.కోర్టు కేసులలో సకాలంలో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించి స్టే తొలగిపోయేలా చూడాలని అన్నారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ ఉన్న ఆర్బిట్రేషన్ అవార్డు కేసులు పరిశీలించి త్వరగా డిస్పోజ్ చేయాలని అన్నారు. భూ సేకరణ అంశంలో రైతులను ఒప్పించేందుకు స్థానిక మంత్రివర్యులు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేసేందుకు నిధులు అందుబాటులో ఉన్నాయని, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జాతీయ రహదారుల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని సీఎస్ ఆదేశించారు. భూసేకరణ అంశంలో ఉండే చిన్న, చిన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి పనులు త్వరగా జరిగేలా చూడాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్.హెచ్ 163జి పరిధిలో ఖమ్మం జిల్లాలో కోర్టు స్టే ముగిసినందున 12 కిలో మీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేసి, అక్టోబర్ చివరి నాటికి ఎన్.హెచ్.ఏ. కు భూ బదలాయింపు చేస్తామని అన్నారు.కొదుమూరులో పెండింగ్ ఉన్న 7.39 హెక్టార్ల భూ బదలాయింపు రాబోయే 10 రోజులలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. దివ్య, ఈఈ యుగేందర్,భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్,కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు,ఇంజనీరింగ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న ఎస్ జి ఎఫ్ అండర్ 17,అండర్ 19 బాలబాలికల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉషూ ఎంపికలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 17,19 బాలబాలికల ఉషూ ఎంపికలు సెప్టెంబర్ 22వ తేదీన స్థానిక స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో నిర్వహించనున్నరని ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారులు ఏసీఎల్ బి.పి.శ్రీజ,బి. నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 17 క్రీడాకారులు 6వ తరగతి నుండి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతూ (01.01.2009) తరువాత జన్మించిన వారు అండర్ 19క్రీడాకారులు 01.01.2007 తరువాత జన్మించిన వారు ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొనవచ్చు. క్రీడాకారులు సెప్టెంబర్ 22వ తారీఖు సోమవారం ఉదయం 9 గంటలకు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో హాజరు కావలెను. ఇంటర్ విద్యార్థులు 10th క్లాస్ మేమో, స్టడి సర్టిఫికెట్స్, ఫోటోతో కూడిన ఎలిజిబిలిటీ ఫామ్ మరియు స్టడి సర్టిఫికెట్ తో హాజరు కావలెను.పైన పేర్కొన్న ధ్రువీకరణ పత్రములు తీసుకొని రాని వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఎంపికలకు అనుమతించబడరని ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శులు పునాటి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నరేష్ కుమార్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు,వ్యాయామ దర్శకులు. అందరు కూడాను ఈ నియమ నిబంధను పాటిస్తూ క్రీడాకారులు హాజరు అయ్యేలా చూడాలని కోరారు. మరిన్ని వివరాలకు +91 99481 99743,9866290609 నెంబర్స్ ను సంప్రదించగలరు.

## బతుకమ్మ సంబరాలలో తేలియాడిన త్రివేణి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు చేత బతుకమ్మ తయారు చేయించి ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తన సందేశంలో సాక్షాత్ దుర్గామాతకు ప్రతిరూపంగా పెద్దమ్మ తల్లిగా భావించి తెలంగాణ ప్రజలు తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా ఆరాధించేటువంటి బతుకమ్మ యొక్క ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు.విజయదశమి, దసరా, బతుకమ్మ పండుగ మొదలైన పేర్లతో పిలిచే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మని ఇది తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ పల్లె పల్లెనా ఎంతో ఘనంగా జరుగుతాయని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు యొక్క గొప్పతనము ఇవన్నీ విద్యార్థులకు విద్యార్థులకు తెలియజేయడం కోసమే పాఠశాలలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ పాటలు పాడుతూ చక్కని నృత్యాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక బతుకమ్మ పండుగ పురస్కరించుకుని శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. సాంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థినులు పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. ఆటపాటలతో పాఠశాల కోలాహలంగా మారాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని, నేటి తరం యువతకు బతుకమ్మ గురించి తెలుపవలిసిన అవసరం మనందరిపైన ఉన్నదని తెలిపారు.దసరా, బతుకమ్మల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినులు సంప్రదాయక బట్టలు ధరించి, వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు.

## ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయాలు ముట్టడి

- వేంసూరు మండలంలో ఎం ఆర్ పి ఎస్ ధర్నా



**వేంసూరు20(ప్రజాజ్యోతి ):** వేంసూరు మండలం పంచాయితీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ వి నాయుకుల అద్వర్యం లో ఆడశర్లపాడు బీరపల్లి కుంచ పర్తి రామన్నపాలెం రాయుడు పాలెం కందుకూరు భరణిపాడు తదితర గ్రామాలలో పంచాయితీ కార్యదర్శులకు మెమోరాండం ఇవ్వడం జరిగినది.ఈకార్యక్రమలో వేంసూరు ఇంచార్జ్ కోటమర్తి బాలస్వామి ఎం ఎస్ పి లీడర్ రాత్నకుమార్ రమణ మల్లేశ్వరరావు రాములు. వి మోహనరావు ఎం.రమేష్ బీసీ నాయుకులు వీరవెంకటయ్య,వృద్దులు,వితంతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోట మైసమ్మ జాతర పై సమీక్ష సమావేశం



**కారేపల్లి, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో వచ్చే దసరా పండుగ సందర్భంగా జరుగు జాతరను నిర్వహించు విధివిధానాలపై అధికారులతో స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించబడనని శనివారం మండల అధికారులు ఒక ప్రకటన తెలిపారు. వారి సందర్భంగా మాట్లాడుతూ మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు, భక్తులు అందరూ ఉదయం 10 గంటల వరకు కోట మైసమ్మ ప్రాంగణంలో ఉన్నటువంటి కళ్యాణమండపమునకు సకాలంలో హాజరు కావాలి దసరా పండగ సందర్భంగా జరగబోవు జాతరపై గురించి ప్రజాప్రతినిధులు అధికారులు సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించబడనని వారు పేర్కొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ముగిసిన 5 రోజుల పవర్ బి.ఐ. వర్క్ షాప్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కంప్యూటర్, అనుబంధ రంగాలు పూర్తిగా డేటా పైనే ఆధారపడి ఉన్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.పారిశ్రామిక అనుభవం కలిగిన నిపుణులు సి.హెచ్. కిరణ్ కుమార్ పర్యవేక్షణలో గత ఐదు రోజులుగా నిర్వహించబడిన పవర్ బి.ఐ. వర్క్ షాప్ విద్యార్థులకు తమ నైపుణ్యాలను పెంచుకోవటానికి ఎంతో ఉపయోగపడిందని ముగింపు కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.తమ కళాశాలలోని ద్వితీయ, తృతీయ సంవత్సర సి.ఎస్.ఈ. (డేటా సైన్స్) విద్యార్థులనుద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు డేటా క్లీనింగ్,ఈ.టి.ఎల్. , రిపోర్ట్ జనరేషన్ వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్ వేర్ అయిన పవర్ బి.ఐ.నైపుణ్యం ద్వారా డేటా ఎనలిస్ట్,డేటా సైంటిస్ట్, డేటా ఇంజనీర్ వంటి వివిధ హోదాలలో ఉద్యోగాలు పొందగలరని,విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.గార్ట్నర్ నివేదిక సంస్థ ద్వారా గత 15 సంవత్సరాలుగా మొదటి స్థానంలో నిలిచిన పవర్ బి.ఐ. తన ప్రాముఖ్యతను చాటుకుందని కంప్యూటర్, ఇంటర్ నెట్ వినియోగదారులు పెరిగేకొద్ది డేటా పెరుగుతుందని కావున డేటా సైన్స్ విద్యార్థులకు రానున్న రోజులలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు.విద్యార్థులు పవర్ బి.ఐ. తో పాటుగా ఎస్ క్యుఎల్, ఎక్సెల్ పై కుడా నైపుణ్యం సాధించాలని తద్వారా డేటా అనాలసిస్,అనలటిక్స్ సులభతరం అవుతుందని సూచించారు.తదనంతర కార్యక్రమంలో ట్రైనర్ సి. హెచ్. కిరణ్ కుమార్ ను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ సి.హెచ్.కిరణ్ కుమార్ కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి.శివ ప్రసాద్, డా జె.రవీంద్రబాబు,టి.పి.ఒ.యన్.సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

## స్వస్థ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై అవగాహన



**నేలకొండపల్లి. సెప్టెంబర్. 20. ( ప్రజా జ్యోతి ):** ది.20.09.25న జిల్లా వాక్సిన్ మేనేజర్ సి.హెచ్. రమణ నేలకొండపల్లి ఎస్. సి,బి.సి కాలనీ మరియు నాచేపల్లి గ్రామాలలో నిర్వహించిన టీకా కార్యక్రమంను,రికార్ధులను పరిశీలించుట జరిగింది.ఈ కార్యక్రమంకు హాజరైన గర్భిణీలు,బాలింతలకు టీకాల ప్రాముఖ్యతను వివరిస్తూ,స్వస్థ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై అవాగాహన కల్పించటం జరిగింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా ఆరోగ్యమే కుటుంబ బలం,అనే విధానంతో,17.09.25 నుండి 02.10.25 వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్ల దీనిలో ముక్యంగా బి.పి, షుగర్,రక్తహీనత గర్భశయ సమస్యలు కాన్సర్ తదితరాలపై అవాగానా కల్పిస్తూ శిబిరాలు నిర్వాహిచటం జరుగుతుంది అని కావున ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించనైనది.ముక్యంగా ఆరోగ్యకరమైన ఆహారం పోషకహారం,పరిశుభ్రమైన నీరు, గాఢ నిద్ర,శారీరక వ్యాయామం,చేయటం ద్వారా ఆరోగ్యాంగా ఉండొచ్చని, సూచించారు.ఈ,కార్యక్రమంలో,ఎంపీహెచ్ ఈఓ,ఎస్,చంద్రశేఖరరారావు,సిస్టర్స్,బి,జ్యోతి,వై.రాణి,బి. వెంకటరమణ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిన్ని ప్రశాంత్ కు నివాళులర్పించిన రాయల రాము, తుమ్మలపల్లి రమేష్

**తల్లాడ, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన పిన్ని ప్రశాంత్ ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కర్మ శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు అయినాల నరసింహారావు, ధూపాటి నాగరాజు తదితరులు ఉన్నారు.



## ప్రశాంత్ కు నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు



**తల్లాడ, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన పిన్ని ప్రశాంత్ ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కర్మ శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు పగడాల లచ్చిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, వడ్డే రామారావు, బొడ్డు వెంకటేశ్వరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు, స్థానికులు ఉన్నారు.

## బతకమ్మ ఆడిన బుడుతలు

- భరణిపాడు పీస్ పాఠశాలలో బతకమ్మ కార్యక్రమం



**వేంసూరు 20(ప్రజాజ్యోతి ):** మండలంలో పలు పాఠశాలలో బతకమ్మ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.చిన్న చిన్న పిల్లలు బతకమ్మ లతో వేడుకలు చేసారు.రేపటి నుండి దసరా సెలవలు ఉన్నాయి కాబట్టి ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి గురించి పిల్లలుకు బోదించటమే కాకుండా బతకమ్మ పిల్లలచే ఆడించటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు చిన్నపిల్లలు మధ్యాహ్నభోజన కార్మికులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

- దనసరి పుల్లయ్య.




**కారేపల్లి, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోగల కారేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోగల కోమట్ల గూడెం, మాణిక్యారం రైతు వేదిక, చర్లపల్లి రైతు వేదిక, రొట్టమాకురేవు రైతు వేదికలలో శనివారం రైతులకు యూరియా పోలీసులు అధికారుల సమక్షంలో కూపన్ల ద్వారా పంపిణీ నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య తో పాటు వైరా ఏ డి ఏ తుమ్మలపల్లి కరుణ శ్రీ, ఎంపీడీవో పి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ సీఈఓ బోళ్ళ హనుమంతరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ సిబ్బంది దమ్మలపాటి కృష్ణ, ఏ ఈ ఓ చంద్రకళ, గ్రామపంచాయతీ సెక్రటరీ కె. అనూష, మండల వ్యవసాయ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, రైతులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో అంబరాన్నంటిన బతుకమ్మ పూల సంబురం

- చప్పట్లతో,కోలాట నృత్యాలతో ఆడి పాడిన విద్యార్థులు
- తెలంగాణ పూల పండుగ బతుకమ్మలతో చిన్నారుల సందడి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక పూలను దేవతగా భావించి పూజలు అందించే బతుకమ్మ పండుగ సంబరాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం చిన్నారుల ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు.పాఠశాల చిన్నారులంతా సాంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మ వేడుకలలో హుషారుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పలురకాల పూలతో అందంగా పేర్చి తమ తమ ఇళ్ల నుంచి ప్రత్యేక వస్త్రధారణలతో పాఠశాలకు చేరుకొని బతుకమ్మలను ఉంచి వలయాకారంగా చప్పట్ల తాళాలతో, బతుకమ్మ గేయాలతో ఉత్సాహంగా పూల సంబురాలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకంగా పరిమితమైన ఈ సంబురాలను పాఠశాలలో అంబరాన్ని అంటేలా నిర్వహించారు. కోలాటం నృత్యాలతో పాఠశాలలో హోరెత్తించారు. ఔషధ గుణాలు కలిగిన పూలను అందంగా,నేర్పుగా బతుకమ్మలను పేర్చడంతో పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో వేడుకలలో మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ అనాది కాలంగా తెలంగాణ గౌరవ ప్రతిష్టలను బతుకమ్మ సంబురాలు ఇనుమడింప చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆడపడుచుల, చెరువుల పండగగా బతకమ్మ వేడుకలను ప్రకృతి రమణీయతతో ఈ ఉత్సవాలను ఇంటింటా నిర్వహించుకునే పూల సంబురం తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్నదని తెలిపారు.ఔషధ గుణాలున్న పూలతో ఎంగిలిపూల బతుకమ్మతో మొదలుకొని సద్దుల బతుకమ్మ దాకా తొమ్మిది రోజులపాటు పలు రకాల ఫలహారాలతో ఒకరికొకరు ఆత్మీయంగా,సమైక్యంగా ఉంటూ తమ ఆనందాలను పంచుకునే ప్రత్యేక సంబరాలు బతుకమ్మ వేడుకలలో అందరినీ ఉత్సాహంగా ఉంచుతున్నాయన్నారు. తమ పాఠశాలలో తెలంగాణ ప్రత్యేక సంబురం బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ద్వారా మన తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు







**పెనుబల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** పెనుబల్లి మండల కేంద్రంలోని అరుణోదయ మెరిట్ స్కూల్ లో ముందస్తుగా విజయదశమి (దసరా) వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బి శంకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. చెడుపై మంచి సాధించిన విజయంకు చిహ్నంగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటారన్నారు. పురాణాల ప్రకారం మహిషాసురుడు అను రాక్షసుడిని సంహరించి ప్రజలకు సుఖశాంతులు కలగజేసిన దుర్గామాతను పూజిస్తూ ప్రజలందరూ విజయం చిహ్నంగా ఈ విజయదశమి జరుపుకుంటారన్నారు. అంతేగాక విజయదశమినాడు ఏ పని ప్రారంభించిన తప్పక విజయం చేకూరుతుందని అందరి విశ్వాసంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి మనిషిలో మంచి చెడు ఉంటాయని, చెడు ప్రలోభాలకు ఎవరు ఆకర్షితులు కాకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విజయదశమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన శమీవృక్ష పూజా విధానం, విద్యార్థుల పలు సాంస్కఅతిక ప్రదర్శనలు, మహిషాసుర సంహార నాటకం, వివిధ నృత్య ప్రదర్శనలు, పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు తెచ్చిన బతుకమ్మలను చుట్టూరా పేర్చి ఆటపాటలతో నృత్యాలు, కోలాటాలు ప్రదర్శించి బతుకమ్మలను గంగమ్మ వడికి చేర్చారు. ఈనెల 22 నుండి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులను ప్రకటించారు. సెలవు దినాల్లో విద్యార్థినీ విద్యార్థుల పట్ల వారి తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని పాఠశాల కరస్పాండెంట్ శంకర్ సూచిస్తూ అందరికీ ముందస్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ వి.వి.వి ప్రసాద్, రంజిత్, కమురుద్దీన్, విజయలక్ష్మి లతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిన్ని ప్రశాంత్ మృతి బాధాకరం

- నల్లమోతు మోహన్ రావు నివాళులు



**తల్లాడ, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన పిన్ని ప్రశాంత్ ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కర్మ శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకులు పేరసాని వెంకటయ్య, అమరనేని సత్యనారాయణ, కూచిపూడి రమేష్, కొమ్మినేని బాబు, బుచ్చయ్య చెరుకూరి వెంకటయ్య, పొన్నం శ్రీను, పేరసాని సత్యనారాయణ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కల్లూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు దసరా పర్వదినాన్ని పుర స ్కరించుకొని కల్లూరు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం కల్లూరు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తంగేడు పూలతో వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి విద్యార్థిని విద్యార్థులు కోలాటాల నృత్యాలు నడుమ బతుకమ్మ సంబరాలు అటహాసంగా నిర్వహించారు దసరా పండుగ సెలవులు ఆసన్నమైన తరుణంలో శనివారం మండల వ్యాప్తంగా బతుకమ్మలు ఆటపాటతో సంబరాలు చేసి తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మలను చెరువులలోను కాలువలలోను పోయి రావమ్మ అంటూ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అంబేద్కర్ నగర్ ప్రాథమిక ప్రధాన ఉపాధ్యాయుడు బాలాజీ నాయక్, నాగమణి, రామాంజచార్యులు, రఘు, లావణ్య షబానా బేగం, సరస్వతి, ఎం వసంత, కె వెంకటరమణ, బి శ్రీను, బోబోలు శ్రీనివాసరావు, వివిధ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాల టీచర్లు తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రగతి విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





- **వివిధ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు**

**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో శనివారం నాడు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు దసరా సెలవుల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ బతుకమ్మ వేడుకలను ఘనంగానిర్వహించారు. అశ్వయుజ మాసంలో వచ్చే బతుకమ్మ దసరా పండుగకు తొమ్మిది రోజుల ముందుగా నిర్వహించే పూల బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మ బొడ్డెమ్మఆమె గౌరీ దేవి, బతుకమ్మను, (ఏడు రోజులు జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ) శనివారం నాడు ఘనంగా ప్రగతి విద్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాలయము కరస్పాండెంట్ కొక్కిరేణి సీతారాములు విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సంతోషంగా బతుకమ్మను వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనగా, ఇంకా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు ముందుగానే బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ దసరా పండుగ సందర్భంగా ఈ సెలవుల్లో విద్యార్థులందరూ ఇంటిదగ్గర జాగ్రత్తగా ఉండి మంచిగా చదువుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## కీర్తి చక్ర అవార్డు అందుకున్న జేఎస్కే తులసీదాస్

- **రవీంద్ర భారతి లో అవార్డు ప్రధానం**



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి )** ఖమ్మం పట్నానికి చెందిన డాక్టర్ జెట్టి శ్రీకృష్ణ తులసీదాస్ ప్రతిష్టాత్మకమైన కీర్తి చక్ర పురస్కార్ జాతీయ స్థాయి అవార్డు శనివారం నాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రీ గౌతమేశ్వర శ్రీ ఆర్యాణి సంస్థలు ఆధ్వర్యంలో డా. జి. వెన్నెల గద్దర్ తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ చేతులు మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారత్ మాతాకు అభినందనలు సంకలన పుస్తక ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. సభ అధ్యక్షులు డా. దూడపాక శ్రీధర్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కలలు సాహిత్యం ప్రాచీన కలలను వెలికి తీసే అందుకు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా అవార్డులు ప్రధానం చేయడమేనని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో డా. వైరాగ్యం ప్రభాకర్ , ప్రముఖ కవి, విమర్శకులు, శతాధిక పుస్తక ప్రచురణ కర్త గుమ్మడి ఉజ్వల ఒమర్ ఏజాస్ ఖాన్ రచయిత, ఢిల్లీజీ తెలంగాణ ఉద్యమ జానపద కళాకారులుడా. దీటి గోపాలకృష్ణయ్య, ప్రముఖ సామాజిక కార్యకర్త, వినాయక ఫౌండేషన్ కుంచాల లావణ్య , ప్రముఖ స్త్రీ అలంకరణ నిపుణురాలు యాదగిరి శ్రీనివాస్ , సేంద్రీయ వ్యవసాయ పరిశోధన నిపుణులుడా. వికె. వికె. కళాధర రావు , ప్రముఖ యోగా గురువులుడా. పారువెల్లి దుర్గ భవాని , ఉజ్వల
మణి రాయల్ , కవయిత్రి, ముఖ్య కార్యవర్గ సభ్యులు, ఆర్యాణి ఫౌండేషన్డా. టి. శ్రీధరాచార్యులు . అవిఘ్న ఆర్యాణిత,. అనుజ్ఞద్వైత తెలంగాణ ఏపీ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

- **జె ఎస్ కే తులసీదాస్ కు అభినందనలు**

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నిర్మల నిస్వార్థ వాగ్వినయ భూషిత రత్న, నవ మార్గదర్శి, ఉప పీఠాధిపతి మరియు శ్రీ.శ్రీ.శ్రీ కవితమ్మ పౌండేషన్ గౌరవ అధ్యక్షులు జె ఎస్ కే తులసీదాస్ అవార్డు రావడం పట్ల ఖమ్మం శ్రీరామ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ అభినందనలు తెలిపారు. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సేవలందిస్తూ ప్రవచనాలు హిందూ సాంప్రదాయ కార్యక్రమాల్లో దుర్గా పాల్గొని కార్యక్రమాలు విజయవంతంలో కళా రంగంలో మరియు సాహిత్య రంగంలో చరిత్ర రంగంలో పురాణ రంగంలో కార్యక్రమాలు చేస్తూ అనేక మన్ననాలు పొందారు. పిల్లలు సాహిత్యం సాంప్రదాయం విలువలు గౌరవం పట్ల ఉండేందుకు చిన్ననాటి నుండే పుస్తకాలు అలవాటు పట్టణం పట్ల అభిరుచులు ఉండే విధంగా పిల్లలకు ఆధ్యాత్మికమైన పుస్తకాలు అందజేస్తూ విద్యారంగంలో విద్యార్థులు ముందడుగు వేయాలని సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

## పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు, సాక్సులు పంపిణీ

- **పిండిప్రోలు లో ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ**
- **తిరుమలాయపాలెంలో మాజీ ఎంపీపీ అశోక్**



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు లో ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెంలో మాజీ ఎంపీపీ అశోక్ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థులకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్లు, సాక్సులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి. తల్లిదండ్రులైన రాఘవరెడ్డి, స్వరాజ్యం, జ్ఞాపకార్థంగా తన సొంత ఖర్చుతో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ యొక్క కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి కి విద్యార్థులు అంటే మక్కువతో ఉచితంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు సైకిళ్లు, బూట్లు, సాక్సులు పంపిణీలు. జరుగుతున్నాయని ఈ ట్రస్టు ద్వారా ముందు రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు జరగనున్నాయని అన్నారు. అనంతరం వారి చేతుల మీదగా గ్రామ కాంగ్రెస్ నాయకులతో విద్యార్థులకు బూట్లు సాక్సులు. పంపిణీ చేశారు. అక్కడ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్,, బోడ మంగీలాల్, మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్, కోఆప్షన్స్ షేక్ సైఫుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ , గ్రామ కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్, దొడ్డ గురవయ్య, మాజీ కాంగ్రెస్ ఉపసర్పంచ్ రాయిండ్ల వెంకన్న, జాల కిరణ్, షేక్ సలీం, రావూరి యాకోబ్రావ్, కొలిచలం వెంకటేశ్వర్లు, ఉండేటి ప్రకాష్ తూమాటి ఆజరయ్య, ఎం నాగరాజు, బి వాసు, వి శ్రీను, ఆర్ సాయి కృష్ణ, షేక్ రషీద్, నజీర్, గోకినపల్లి మహేష్, షేక్ యాకోబ్ పాషా, అల్లమల్ల గోపి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత విజయలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను సందర్శించిన మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఏలువారి గూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మద్దికుంట్ల రాంరెడ్డి, ఇటీవల కన్నుమూశారు. మద్దికుంట్ల రాంరెడ్డి, దశదిన కార్యక్రమం సందర్భంగా రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, రాంరెడ్డి కుమారుడు సురేందర్ రెడ్డి ని పరామర్శించారు. తదుపరి దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోస్ట్ ఉపేందర్ కుటుంబాన్ని సందర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్, షేక్. కరీం, ఉపేందర్, సుదర్శన్, షేక్. నజీర్, కుసు అప్పారావు, ఉన్నం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు చిన్న స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు ప్రాథమిక పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు, సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ హరిలాల్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాల ఉమా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగశిరోమణి, విజయలక్ష్మి, అంగన్ వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, సరిత పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం



**తిరుమ లాయ పాలెం, సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి :** మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్స్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వెదుళ్ల చెరువు గ్రామంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడమైనది ఈ ప్రోగ్రాం యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా మండల ప్రజా పరిషత్ పాఠశాల వెదుళ్ల చెరువు గ్రామంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్ శ్రీనివాసరావు తిరుమలాయపాలెం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం శీతాకాలంలో గ్రామాలలో తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి తెలియపరిచినారు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల చేత పరిసరాల శుభ్రం చేయడం, బతుకమ్మ ఆటపాటలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్, టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రాజ్, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ చావ శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, ఎంపీపీ ఎస్, ఎన్ హెచ్ ఎం రవి , ఎన్ఎస్ఎస్ పిఓపి నారాయణరావు, సీనియర్ లెక్చరర్ చావా వెంకటేశ్వర్లు, ఉపేందర్, వోకేషనల్ లెక్చరర్స్, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.